ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
గురువారం 5
మార్చి 2026

## భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా.. క్రికెట్ టోర్నమెంట్

ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 17 వరకు

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను విడుదల చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి




**ప్రతిఘటన, హైదరాబాద్ బ్యూరో ప్రతినిధి**

షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 17 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. బాలకృష్ణ, నేర్లకంటి శ్రీకాంత్ వెల్లడించారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించిన గోడ పత్రికను తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాత్రంత్ర్యలో కీలక భూమిక పోషించారని, అటువంటి మహనీయుడిని స్మరిస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ టోర్నమెంట్ ను రాష్ట్ర పరిధిలోని యువజన, క్రీడల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా, ఏమినెంట్ క్రీడాకారులు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంబించనున్నారని, అదే విధంగా జిల్లా యువజన క్రీడాశాఖ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని వారు ప్రకటించారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలనే యువత కో- ఆర్డినేటర్ శ్రీకాంత్ (7386690103), ఆర్గనైజర్స్ బాలకృష్ణ (8885173361), మహమూద్ (8121347855) నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు కళ్యాణ్, జోసెఫ్ భాను, అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికుల పని వేళల్లో మార్పులు చేయండి

గ్రేటర్ కమిషనర్ ఆర్.వి కర్ణన్ కు వినతి పత్రం అందజేసిన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, నాయకులు



**ప్రతిఘటన, హైదరాబాద్ బ్యూరో ప్రతినిధి**

జీహెచ్ఎంసీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వేసవికాలం ఎండ తీవ్రత పెరిగిన సందర్భంగా పని గంటలలో మార్పు చేసి ఎండలు తీవ్రం కాక ముందే పని ముగించుకొని ఇంటికి వెళ్లే విధంగా పని సమయంలో మార్పు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కు సీఐటీయూ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అనేక కష్ట నష్టాలకు ఓర్చి ఉదయమే ఆరు గంటలకు పని ప్రారంభించి హైదరాబాద్ నగర రోడ్లు ఊడుస్తూ శుభ్రంగా ఉంచుతూ నగర ప్రజలకు అనారోగ్యాలు రాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తారని తెలిపారు. వాళ్ళ శ్రమను వెలకట్ట లేనిదని, వాళ్లు చాలీ చాలని వేతనంతో పని చేస్తున్న కనీసం వారికి వింటర్ సీజన్ వాతావరణ మార్పులు వచ్చినప్పుడల్లా వారి పని చేసే సమయంలో మార్పులు చేసే విధంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని అదే విధంగా ఇప్పుడు ఎండలు తీవ్రంగా అవుతున్న సందర్భంగా ఎండకు పని చేయడంతో వారి గ్లూకోస్ లెవల్ పడిపోయి నీరసించిపోయి పని చేయలేని స్థితిలో ఉంటారు కాబట్టి, వారి ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రత కారణంగా ఉదయం 5:30 కి పనిలో చేర్చుకొని మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పని ముగించి ఇంటికి పంపే విధంగా అధికారులు కృషి చేసి వాళ్లకు వెసులుబాటు కల్పించే విధంగా చేయాలని అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు అడిషనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ సానుకూలంగా స్పందించి ఎండల తీవ్రతను బట్టి సమయంలో మార్పులు చేసి ఎండ తీవ్రత కాకముందే వారి పని ముగించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.దశరథ్, నగర ఉపాధ్యక్షులు జి.రాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అంజయ్య, సుబ్బారావు, సీహెచ్. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రులతో .. 36ఏళ్లుగా హోలీ సంబరాలు




**ప్రతిఘటన,నాగర్ కర్నూల్ : బ్యూరో రిపోర్టర్ విజయ్ కాంత్**

జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో బుధవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 1989 లో పదవ తరగతి చదివిన మిత్ర బృందం సంయుక్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గత 36 సంవత్సరాలుగా హోలీ సంబరాలు మిత్ర బృందంతో కలిసి జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాదం పరమేష్, శ్రీనివాసులు, పూరి సుధాకర్, హెచ్. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క యమ డేంజర్

- పచ్చని తివాచీలా మారిన హయత్ నగర్ కుమ్మరి కుంట
- చెరువు వద్ద చెత్త చెదారంతో.. కంపు.. కంపు..!
- దుర్వాసనతో విజృంభిస్తున్న దోమలు, క్రిమి కీటకాలు
- విష జ్వరాల బారిన స్థానిక ప్రజలు
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు





**ప్రతిఘటన, ఎల్బీనగర్ ప్రతినిధి** అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో హయత్ నగర్ కుమ్మరి కుంట గుర్రపు డెక్కతో పూర్తిగా నిండిపోయి ప్రజలకు శాపంగా మారింది. గుర్రపు డెక్క కారణంగా చెరువు పరిసరాలన్నీ దుర్గంధంగా మారుతున్నాయి. దీనికి తోడు చెత్తా చెదారం వేయడంతో దోమలు, క్రిమి కీటకాలు విజృంభిస్తున్నాయి. విష జ్వరాలు వ్యాపిస్తుండడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**చెరువు పరిసరాలన్నీ కంపు.. కంపు**

హయత్ నగర్ కుమ్మరి కుంట చెరువు గుర్రపు డెక్కతో పూర్తిగా నిండిపోయింది. దీనికి తోడు చెత్తా చెదారాన్ని చెరువులో పడ వేయడంతో అది ఒడ్డుకు చేరి దుర్వాసన వెదజల్లుతుంది. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించాల్సిన జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెరువు పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయని వాపోతున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు**

గుర్రపు డెక్క వల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష వ్యాధులు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీళ్లను చెరువులోకి వదులుతుండడంతో కుమ్మరి కుంట పూర్తిగా దుర్గంధ పూరితంగా మారింది. దీంతో ఈగలు, దోమలకు ఆవాసంగా మారి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. అసలే సీజన్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ దోమలు కుట్టడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు చెరువుల్లోకి వదలడంతో గుర్రపు డెక్క పెరుగుతోంది. అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు ఎక్కడ పోయారని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే అధికారులు గుర్రపు డెక్కను తొలగించడంతో పాటు కుమ్మరి కుంట పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చెదారాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నిర్మాణంలో ఉండగానే అనుమతులు ఎలా?

- విద్యాశాఖ అధికారులకు సోషల్ జస్టీస్ పార్టీ నోటీసులు
- శాంక్టా మేరియా కార్పొరేట్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్

**ప్రతిఘటన, రంగారెడ్డి జిల్లా బ్యూరో ప్రతినిధి**




అత్యంత సునిశితమైన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలో ఒకవైపు నిర్మాణం కొనసాగుతుండగానే మరో వైపు పాఠశాల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులకు, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండల విద్యాశాఖ అధికారులకు సోషల్ జస్టీస్ పార్టీ లీగల్ నోటీసులు జారీ చేసింది. సోషల్ జస్టీస్ పార్టీ ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం.. శంషాబాద్ లోని ఎయిర్ పోర్ట్ పరిధిలో శాంక్టా మేరియ ఇంటర్నేషనల్ స్కూల్ భవన నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ స్కూల్ నిర్వహణకు ఒకవైపు నిర్మాణం జరుగుతుండగానే మరోవైపు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం వెనక అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. అత్యంత సునిశితమైన ప్రాంతమైన ఎయిర్ పోర్ట్ పరిధిలో నిర్మాణం పూర్తి కాకముందు అనుమతులు ఎలా ఇచ్చారని..? ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని నోటీసులో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో అధికారులు అవినీతికి అలవాటు పడ్డారని విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ నుంచి ఆక్యుపేషన్ సర్టిఫికెట్ (ఓసీ), ఫైర్ సేఫ్టీ, ప్లేగ్రౌండ్ నిర్వహణ, రోడ్డు కనెక్టివిటీ వంటి సర్టిఫికెట్లు పొందక ముందే విద్యాశాఖ అధికారులు అనుమతులు మంజూరు చేయడం వారి అవినీతికి అద్దం పడుతుందన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రెడ్ జోన్ పరిధిలో ముడుపుల కోసం విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. విద్యాశాఖ ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసేందుకే ముందస్తు అనుమతులు పొందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంక్టా మేరియాకు కార్పొరేట్ స్కూల్ కు వెంటనే అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సోషల్ జస్టీస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి ఆర్థిక సహాయం

మైక్ సెట్ కోసం 60 వేల విరాళం ఇచ్చిన బింగి నరేష్ యాదవ్

**ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్**



భువనగిరి మండలం తుక్కాపురం గ్రామములో గ్రామపంచాయతీకి చేనిగచర్ల గ్రామానికి చెందిన బింగి నరేష్ యాదవ్ తన స్వంత డబ్బులతో వారి తల్లిదండ్రులు కీ.శే "బింగి శాంతమ్మ, పెంటయ్య" జ్ఞాపకర్థంగా గ్రామపంచాయతీ కి మైక్ సెట్ కోసం బింగి నరేష్ యాదవ్ గారు రూ. 60 వేలు విరాళంగా ఇచ్చి మైక్ సెట్ ఇప్పించండం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో బింగి నరేష్ యాదవ్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేష్ ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డు మెంబెర్స్ జనగాం ఇంద్రిరమ్మ, యాదయ్య, రత్నపురం, శ్రీకాంత్, జనగాం మహేష్, రాసాల శరత్ యాదవ్, వల్లపు సతీష్ యాదవ్, ముంత కిష్టవేణి, రమేష్ యాదవ్, దొమ్మటి భాగ్యలక్ష్మి, దేవేందర్, ఎల్లకొండ అలివేలు, రాజశేఖర్ రెడ్డి, రాసాల క్రాంతి యాదవ్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

